టీచర్ సర్దుబాటులో జాప్యం

ఎమ్మార్సీ ఎదుట అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ నిరసన

నిరసన తెలుపుతున్న కమిటీ సభ్యులు

నెల్లికుదురు, డిసెంబర్ 18: మండలంలోని నైనాల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు నష్టపో తున్నారని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు బుధవారం ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసింది. కమిటీ చైర్‌పర్సన్ రామరాజు రాధిక మాట్లాడుతూ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న జీ రాజన్న స్టడీ లీవ్‌పై డీఈవో ఉత్త ర్వుల మేరకు సెప్టెంబర్ 23 నుంచి విధులకు హాజరు కావడం లేదన్నారు. పాఠశాలలో 7 తరగతులకు ఆరుగురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, దీంతో విద్యార్థులు చదు వులో వెనకబడి నష్టపోతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యా యులను సర్దుబాటు చేయాలని ఉన్నతాధికారులకు పలుమార్లు కోరినా ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల విద్యాశాఖాధికారి స్పందించాలని, లేని పక్షంలో సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. కమిటీ సభ్యులు చిర్ర రమ, వర్దోలు వెంకటలక్ష్మి, విజయ, వయ్య సువర్ణ, ఎండీ గౌసియా పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి తాళం.. ఇబ్బందులు పడ్డ రోగులు

పీహెచ్‌సీ తాళాన్ని చూపిస్తున్న స్థానికులు

కేసముద్రం, డిసెంబర్ 18: మండల కేంద్రంలోని పీహెచ్‌సీ బుధవారం మూసివేసి ఉండడంతో వైద్యం కోసం వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నిర్ణీత సమయం కంటే ముందే వైద్యులు దవాఖానకు తాళం వేసి వెళ్లిపోగా వారు తిరిగి వెళ్లిపోయారు. మండలంలోని అమీనాపురానికి చెందిన నీరుటి జలేం దర్ పొలం దున్నుతుండగా ప్రమాదవ శాత్తు కాలుకు గాయమైంది. చికిత్స కోసం బుధవారం మధ్యాహ్నం 3గంట లకు కేసముద్రం పీహెచ్‌సీ వెళ్లగా తాళం వేసి ఉంది. గంటపాటు వేచి చూసి వెనుదిరిగాడు. ఆయనతోపాటు మరికొంతమంది చికిత్స కోసం వచ్చి డాక్టర్లు లేకపోవడంతో వెళ్లిపో యారు. వారు మాట్లాడుతూ 3గంటలకే వైద్యులు హాస్పిటల్‌కు తాళం వేసి పోతే ప్రాణా పాయ స్థితిలో చికిత్స కోసం వచ్చే ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి వైద్యులు సమయపాలన పాటించేలా చర్యలు చేపట్టాలని కోరారు.

జోత్స్నకు ప్రశంసాపత్రం అందిస్తున్న డీఈవో

సోనియాను అభినందిస్తున్న టీచర్లు

జీవశాస్త్ర ప్రతిభ పరీక్షలో రాష్ట్రస్థాయికి ఎంపిక

మరిపెడ/దంతాలపల్లి: జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో జీవశాస్త్ర ప్రతిభ పరీక్షలో పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. డీఈఓ రవీందర్ రెడ్డి చేతులమీదుగా ప్రశంసాపత్రం, మెమొంటోలు స్వీకరించారు. మరిపెడ ఉన్నత పాఠ శాల విద్యార్థిని సోనియా ద్వితీయ స్థానం పొంది, రాష్ట్ర స్థాయికి ఎంపికవడంతో ఇన్ చార్జి హెచ్ఎం బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయులు బుధవారం అభినందించారు. ఉపాధ్యాయులు జనార్దనాచారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాశ్, లెనిన్, రమే శ్‌రెడ్డి, ప్రసాదరావు, సురేష్, బాబురావు, సారయ్య, అనిత, మంజుశ్రీ పాల్గొన్నారు. తెలుగు మీడియం విభాగంలో వీరారం పాఠశాల విద్యార్థి శ్రీకాంత్ తృతీయ స్థానం సాధించినట్లు హెచ్ఎం లక్ష్మీనిర్మల తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు అభినందిం చారు. మధు, రవి, జానకి, మరెడ్డి, వెంకట్, అనిల్, వెంకన్న, మధుబాబు పాల్గొన్నారు. దంతాలపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని బి.జ్యోత్స్న ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికవడంతో హెచ్ఎం వేణుమాధవ్‌రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

అందుబాటులో సబ్సిడీ వరి విత్తనాలు

కురవి(సీరోలు), డిసెంబర్ 18: వరి సాగు చేసే రైతులకు ఆహార భద్రతా పథకం ద్వారా సబ్సిడీ వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధి కారి ఛాయారాజ్ తెలిపారు. ఆర్ఎన్ఆర్ 15048 రకం 15 కిలోల బస్తా సబ్సిడీ పోను రూ.400, ఎంటీయూ 1010 రకం 25కిలోల బస్తా సబ్సిడీ పోను రూ.745కు కాంపల్లి రైతు వేదికలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. కావాల్సిన రైతులు ఆధార్ కార్డు, పట్టా పాస్‌పుస్తకం తీసుకొని రైతువేదికకు రావాలని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, KARRA PRAVEENA (New Name) Previousely called DEEPIKA MUDUGANTI (Old Name), R/o H.No. 1-9-1273/54/1, Sri Rama Rao Colony, Subedari, Hanumakonda Dist., T.G., India and Solemnly declare.
NTW-000

PASSPORT MISSING
I, Kothagattu Mounika D/o Kothagattu Lingaiah, R/o H.No. 1-8-393, Balasamudram, Hanamkonda, Hanumakonda Dist. Warangal. I lost my Passport. Passport No. S7660577 While Travelling in Auto from Adalath Centre to Collectorate Office on my personal work, so if found Please let me know Contact Number:
8106265735

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్
SepTeK
★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

PLOTS FOR SALE



★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎలక్ట్రిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం: 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఇళ్ల సర్వేను పకడ్బందీగా చేయాలి

- సమాచారాన్ని పక్కాగా సేకరించాలి
- కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్
- కొనుగోలు కేంద్రాలు, వసతిగృహాల తనిఖీ

ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలిస్తున్న కలెక్టర్

గూడూరు, డిసెంబర్ 18: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పకడ్బందీగా చేసి, సమాచారాన్ని పక్కాగా సేకరించాలని కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ సిబ్బందికి సూచించారు. బుధవారం మండలంలోని బొద్దుగొండలో కొనసాగు తున్న సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వం సూచించిన ప్రకారం సర్వే చేయాలని, నివేదికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే వేగంగా జరుగుతోం దని, అర్హులైన లబ్ధిదారుల వివరాలను సేకరిస్తూ ఇంది రమ్మ ఇళ్ల కమిటీల సభ్యులను భాగస్వాములను చేస్తూ నిబంధనల ప్రకారం ఇబ్బందులు లేకుండా సర్వే చేయా లన్నారు. దామరవంచ, అయోధ్యపురంలో కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి ధాన్యాన్ని వెంటనే తరలించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని రిజిస్టర్‌లో నమోదు చేయా లని తెలిపారు. గూడూరు బాలికల ఆశ్రమ పాఠశాల, దామరవంచ బాలుర ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసి హాస్టల్‌లో వంట గది, హాస్టల్ పరిసరాలను పరిశీలిం చారు. విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారాన్ని అందిం చాలని, శుచి, శుభ్రత పాటించి హాస్టల్ పరిసరాలను శుభ్రంగా చూసుకోవాలని సూచించారు. తహసీల్దార్ శ్వేత, ఎంపీడీవో వీరస్వామి, ఏవో అబ్దుల్‌మాలిక్, ఎంపీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

వసతి గృహాలు, పాఠశాలల్లో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో వివిధ మండలాల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠ శాలల్లో మరుగుదొడ్లు, కంపోండ్ వాల్స్, డ్రెయినేజీ సిస్టం, తాగునీటి పనులను వెంటనే పూర్తి చేయాల న్నారు. వసతి గృహాల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు.

నేటి నుంచి జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలు

పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నేటి నుంచి జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. బుధవారం ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, వీరబ్రహ్మచారి, ఆర్డీవో కృష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ రవీందర్ పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

దుప్పట్లు పంపిణీ చేసిన డీఈవో రవీందర్‌రెడ్డి, హెచ్ఎం సుధాకర్

డోర్నకల్, డిసెంబర్ 18: మన్నెగూడెం జడ్పీహె చ్ఎస్ ఉపాధ్యాయులు బుధవారం డీఈవో రవీం దర్‌రెడ్డి చేతులమీదుగా 35 మంది వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. డీఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో ఉండి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు. హెచ్ఎం విత్తనాల సుధాకర్, కాంప్లెక్స్ హెచ్ఎం రుక్మాంద రావు, మాజీ ఎంపీటీసీ కొండపల్లి విజయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, ఇందిరరాణి, ప్రశాంతి, విక్టోరియా, మాధవి, నాగరాజు, ఏఈ వోలు కర్ణ, అవినాశ్ పాల్గొన్నారు.

రామచంద్రుతండాలో..

పెద్దవంగర: మండలంలోని రామచంద్రుతం డాలో ఉపాధ్యాయుడు, టీపీటీఎఫ్ మండల అధ్య క్షుడు చిక్కాల సతీష్ సొంత ఖర్చుతో బుధవారం వృద్ధులకు దుప్పట్లు, చిన్నారులకు క్రీడా సామగ్రి ఎంఈవో బి.శ్రీనివాస్ చేతులమీదుగా అందిం చారు. ఎంఈఓ మాట్లాడుతూ సమాజ సేవ చేయా లనే సంకల్పం గొప్పదన్నారు. కాంప్లెక్స్ హెచ్ఎం విజయ్‌కుమార్, టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సోమరాపు ఐలయ్య, ఉపాధ్యాయులు శోభారాణి, కార్యదర్శి తహెరా, మమత పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎంఈవో శ్రీనివాస్, సతీష్

ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 18 : ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు జీ నాగయ్య అన్నారు. బుధ వారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నిరుపేదల సమస్యలపై సీపీఎం ఇంటింటి సర్వే చేస్తోందని, అందులో రోడ్లు, డ్రెయినేజీ, ఇందిరమ్మ ఇళ్లు, విద్యుత్, గ్యాస్ వంటి సమస్యలు తెలుస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, సూర్ణపు సోమయ్య, రాజమౌళి, సీతారాం, రాజు, శ్రీని వాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలి

దీక్షకు మద్దతు తెలుపుతున్న కేవీపీఎస్ ప్రతినిధులు

కురవి, డిసెంబర్ 18: రైతులందరికీ పంట రుణమాఫీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మల్లెడి కోటయ్య, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి, గిరి జన సంఘం ప్రతినిధి మాలోత్ కిషన్, ఎన్‌పీఆర్డీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు ఎస్‌డీ ఖాజా డిమాండ్ చేశారు. మండలంలోని తట్టుపల్లికి చెందిన దళితరైతు బేతమళ్ల సహదేవ్ రుణమాఫీ కాని రైతులందరికీ చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని వీరభద్రస్వామి గుడి సెంటర్‌లో చేపట్టిన రిలే నిరసన దీక్ష బుధవారం నాలుగో రోజుకు చేరింది. సీపీఎం, కేవీపీఎస్, గిరిజన సంఘం, ఎన్పీఆర్డీ సంఘాలు మద్దతు ప్రకటించాయి. వారు మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్నప్పటికీ రైతు సహదేవ్ రూ.83వేలు పంట రుణమాఫీ కాలేదని, రాష్ట్రంలో ఎంతోమంది రైతులు రుణమాఫీ కాలేదని తెలిపారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎన్ సుధాకర్, మండల ఉపాధ్యక్షుడు కట్ల కృష్ణయ్య, కేవీపీఎస్ జిల్లా నాయకులు చెపూరి గణేశ్, అర్వూరి శ్రీను, పాల్వాయి యాదగిరి, షేక్ యాకూబ్, రైతులు సీహెచ్ ప్రేమ్‌కు మార్, చంద్రశేఖర్, కే సైదులు పాల్గొన్నారు.

జిల్లా రవాణా శాఖ అధికారిగా జయపాల్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 14 : జిల్లా రవాణా శాఖ అధికా రిగా జయపాల్ రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం జిల్లా రవాణా శాఖ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న బానోత్ భద్రునాయక్‌ను హైదరాబాద్ హెడ్ ఆఫీస్‌కు బదిలీ చేసి జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న జయపాల్ రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర రవాణా శాఖ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సెక్రటరీ వికా స్‌రాజ్ ఉత్తర్వులు జారీ చేశారు.

మద్యం మత్తులో 100కు డయల్.. కేసు నమోదు

డోర్నకల్, డిసెంబర్ 18: మద్యం మత్తులో 100 డయల్ చేసిన వ్యక్తిపై డోర్నకల్ పోలీసు స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. సీఐ భూక్యా రాజేశ్ తెలిపిన వివరాలు ప్రకారం.. తెల్లబండ తండాకు చెందిన గుగు లోత్ భాస్కర్ మద్యం మత్తులో పదే పదే 100 డయల్ చేశాడు. డ్యూటీలో ఉన్న బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్‌కు అడ్రస్ చెప్పకుండా సమయం వృథా చేసి నందుకు అతడిపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

లబ్ధిదారులను గ్రామ సభల్లో ఎంపిక చేయాలి

గార్ల, డిసెంబర్ 18: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గ్రామ పంచాయ తీల్లో సభలు ఏర్పాటు చేసి ఎంపిక చేయాలని మాజీ ఎంపీటీసీ, బీజేపీ నాయకురాలు గుండెబోయిన నాగమణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు లబ్ధిదారులను ఎంపిక చేస్తార నడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెం టీలు అమలు చేయకుండా కాలయాపన చేస్తోందన్నారు.

గార్ల ఎస్సైగా రియాజ్ పాషా

ఎస్సై రియాజ్ పాషా

గార్ల, డిసెంబర్ 18: గార్ల ఎస్సై ఎస్‌కే రియా జ్‌పాషా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. పోలీస్ సిబ్బంది స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఎస్సై మాట్లాడుతూ శాంతిభద్ర తల పరిరక్షణ సహకరించాలని కోరారు.

స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపిక

నేహ

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 18 : తమి ళనాడులోని ఎస్ఆర్ఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీలో జరిగే స్విమ్మింగ్ చాంపియన్‌షిప్ పోటీ లకు మండల పరిధిలోని అయోధ్య గ్రామానికి చెందిన మొగుళ్ల బుచ్చిబాబు (ఎన్ఆర్ఐ) కుమార్తె నేహ ఎంపికైంది. జిల్లాకు పతకాలు తీసుకు రావాలని గ్రామవాసి కే ఉప్పలయ్య కాంక్షించారు.

మృతదేహంతో ధర్నా

ప్రవీణ్ (ఫైల్)

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 18 : మృతదేహంతో బంధువులు ఓ ఇంటి ముందు ఆందోళ నకు దిగిన ఘటన మండలం లోని దర్గాతండా గ్రామ పంచాయతీ లాక్యతండాలో బుధవారం జరిగింది. స్థాని కులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. లాక్యతండాకు చెందిన బానోత్ ప్రవీణ్(25) ఆటోడ్రైవర్‌గా పనిచేస్తు న్నాడు. మంగళవారం ఇంటి ఎదురుగా ఉన్న గుగు లోత్ ప్రశాంత్ ఖమ్మం హాస్పిటల్ వెళ్లేందుకు కిరా యికి మాట్లాడుకోగా ఆటోలో తీసుకెళ్లాడు. కురవి మండలం బంజరాయితండా వద్ద తమ బంధువు లను ఎక్కించుకుని బయ్యారం, గార్ల మీదుగా ఖమ్మం బయల్దేరారు. డోర్నకల్ దాటిన తర్వాత లింగాలక్రాస్ వద్ద బొలెరో వెనుక నుంచి ఢీకొట్టింది. ఆటోడ్రైవర్ ప్రవీణ్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఆటోకిరాయి తీసుకెళ్లిన ప్రశాంత్ ఈ సమాచారం అందించకుండా పరారీలో ఉన్నాడు. మృతికి కారణం ప్రశాంత్ అని వారి ఇంటి ముందు మృత దేహంతో బంధువులు నిరసనకు దిగారు. మృతు డికి భార్య దివ్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా..

మాజీ మంత్రి దయాకర్‌రావు

నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

పెద్దవంగర, డిసెంబర్ 18: అధైర్యపడొ ద్దని.. కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. బుధవారం మండలంలోని పడమటితండాకు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జీర్యానాయక్ మృతిచెందగా మృత దేహంపై పూలమాల ఉంచి నివాళులు అర్పిం చారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి మాట్లాడారు. ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా.. అన్ని విధాలా ఆదు కుంటానని హామీ ఇచ్చారు. దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు ఐలయ్య, సంజయ్, సుధీర్‌కుమార్, సమ్మయ్య, రాజేం దర్‌నాయక్, విజయ్‌పాల్‌రెడ్డి పాల్గొన్నారు.

సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్ / డోర్నకల్ / నెల్లికుదురు/ పెద్దవంగర/ నర్సింహులపేట, డిసెంబర్ 18 : ప్రజలు సైబర్ మోసాలపై అప్ర మత్తంగా ఉండాలని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఒక ప్రకటనలో సూచించారు. సైబర్ నేర గాళ్లు ఇటీవల జిల్లాలోని నర్సింహులపేట, గూడూరు మండలాల్లో మోసాలకు పాల్పడ్డా రని తెలిపారు. ఏఎస్సైని అంటూ ఫోన్ చేసి, ఎస్సై కూతురు హాస్పిటల్‌లో ఉందని ట్రీట్ మెంట్‌కు డబ్బులు కావాలని, క్యాష్ ఇస్తానని ఫోన్ పే చేయాలని మోసం చేశాడని తెలిపారు. డోర్నకల్ పోలీసు స్టేషన్‌లో సీఐ భూక్యా రాజేశ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సైబర్ నేరం జరిగితే వెంటనే టోల్ ఫ్రీ నంబర్‌కు 1930 ఫోన్ చేయాలని తెలిపారు. నెల్లికుదురు ఎస్సై సీహెచ్ రమేశ్‌బాబు, పెద్దవంగరలో ఎస్సై క్రాంతికిరణ్, దంతాలపల్లి ఎస్సై బీ రాజు, నర్సింహులపేటలో ఎస్సై బీ సురేశ్ మాట్లా డారు. పోలీస్ అని ఫోన్ చేసి డబ్బులు అడిగితే పంపొద్దని సూచించారు.

సేవాలాల్ సేన జిల్లా ప్రచార కార్యదర్శిగా నరేశ్

కురవి: సేవాలాల్ సేన జిల్లా ప్రచార కార్యదర్శిగా మండలంలోని నేరడ శివారు బాల్యతండాకు చెంది న భూక్య నరేష్‌నాయక్‌ను ఏకగ్రీ వంగా నియమిస్తున్నట్లు సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవనాయక్ తెలిపారు. గతంలో డోర్నకల్ నియో జకవర్గ ఇన్‌చార్జిగా రెండు దఫాలుగా సేవలందించారు.

జయప్రదం చేయాలి

మహబూబాబాద్ రూరల్: ఈనెల 28, 29, 30న నల్లగొండలో జరిగే రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామమల్లారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా రంగ పరిస్థితులు, విద్యా బలోపేతానికి భవి ష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

కాకతీ కదనభేరి పోస్టర్ ఆవిష్కరణ

కురవి, డిసెంబర్ 18: కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి తీసుకురానున్న యూని ఫైడ్ పెన్షన్ స్కీమ్స్ (యూపీఎస్)కు వ్యతిరేకంగా టీఎస్ సీపీ ఎస్ఈయూ ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీన వరంగల్ ఎంజీఎం దవాఖాన ఎదురుగా ఇస్లామియా కాలేజ్ గ్రౌండ్స్‌లో జరిగే కాకతీ కదనభేరి పోస్టర్‌ను మండలంలోని రాజోలు ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఆవిష్క రించారు. టీఎస్‌సీపీఎస్ఈయూ మండల అధ్యక్షుడు ఆకు తోట శివప్రసాద్ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ, సభ్యత్వ నమోదు జరగ్గా జిల్లా అధ్యక్షుడు పూసపాటి నాగముని ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యా యులకు సామాజిక భద్రత లేని యూపీఎస్ పెన్షన్ స్కీమ్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర కార్యదర్శి ఆవునూరి రవి, జిల్లా ఉపాధ్యక్షుడు సారంగపాణి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

హక్కుల కోసం ఆదివాసీలు ఉద్యమించాలి

గంగారం, డిసెంబర్ 18: ఆదివాసీలు హక్కుల కోసం ఉద్యమించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ పిలుపునిచ్చారు. ఈనెల 22, 23 తేదీల్లో ఏటూరు నాగారంలో తలపెట్టిన ఆదివాసీ 9వ రాష్ట్ర మహాస భలను విజయవంతం చేయాలని కోరుతూ బుధ వారం మండల కేంద్రంలో కరపత్రాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో 5, 6 షెడ్యూల్‌లో ఆదివాసీలకు హక్కులు కలిగి ఉన్నాయని, వాటిని కాపాడుకోవాల న్నారు. తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు వెంకటరత్నం, గంగారం మండల అధ్యక్షుడు పెనక వెంకన్న, కొత్త గూడ మండల అధ్యక్షుడు పూనెం సందీప్, ప్రధాన కార్యదర్శి కల్తి రమేశ్, నర్సయ్య పాల్గొన్నారు.

అధిక ధరలకు మద్యం అమ్మకాలు

షాపు యజమానిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

ఎక్సైజ్ ఉద్యోగికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

గూడూరు, డిసెంబర్ 18: అక్రమంగా హోల్‌సేల్ మద్యం షాపు తెరిచి ఎక్కువ రేటుకు అమ్ము తున్న యజ మానిపై చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు బుధవారం ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, పట్టణ అధ్యక్షుడు చీదురు వెంకన్న మాట్లాడారు. మండల కేంద్రంలో మూడు మద్యం షాపులకు అనుమతి ఉండగా హోల్‌సేల్ పేరుతో అక్ర మంగా మరో కౌంటర్‌ను తెరిచి, బెల్ట్‌షాపులకు అధిక ధరలకు అమ్ముతున్నారని, సాయంత్రం 9గంటలకు వైన్‌షాపులు మూసేసి బెల్ట్‌షాపులను ప్రోత్సహిస్తున్నారని, దీంతో మద్యంప్రియులు ఎక్కువ ధరకు కొనుగోలు చేసి నష్టపోతున్నారని తెలిపారు. ఎక్సైజ్ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిం చారు. నాయకులు ఏదునూరి వెంకన్న, రహీం, భూక్య సురేష్, బోడ ఎల్లయ్య, యాకయ్య, రాములు పాల్గొన్నారు.

ధాన్యాన్ని త్వరగా తరలించాలి

డోర్నకల్, డిసెంబర్ 18: కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని కాంటా వేసి త్వరగా మిల్లులకు తరలించాలని ఆర్డీవో కృష్ణవేణి అన్నారు. బుధవారం బంజర గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీవో పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ 17శాతం తేమ ఉన్న ధాన్యాన్ని కాంటాలు నిర్వహించి, బస్తాలను త్వరగా తరలించాల న్నారు. కొనుగోలు కేంద్రం వద్ద రైతులను ఇబ్బందులకు గురిచే యొద్దని చెప్పారు. ఇప్పటివరకు జరిగిన కొనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ కృష్ణవేణి, ఏఈవో అనుష, కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు హరీశ్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించాలి

పెద్దవంగర, డిసెంబర్ 18: పదో తరగతి విద్యార్థులు వార్షిక పరీ క్షల్లో మెరుగైన మార్కులు సాధించాలని ఎంఈవో శ్రీనివాస్, డాక్టర్ జ్వలిత సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు డాక్టర్ మీరజ్ సహ కారంతో అల్పాహార వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లా డారు. డాక్టర్లు ప్రియాంక, మానస, నందనదేవి, లయన్స్ క్లబ్ ప్రతి నిధులు శ్రీనివాస్, రేణుక, రాపోలు శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఖాళీ కుర్చీకి దరఖాస్తు అందిస్తూ నిరసన


ఖాళీ కుర్చీకి దరఖాస్తు అందిస్తున్న సురేష్

తొర్రూరు, డిసెంబర్ 18: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించడంలేదని దుబ్బతండాకు చెందిన జాటోత్ సురేష్ బుధవారం ఖాళీ కుర్చీకి వినతిపత్రాన్ని అందించి నిరసన తెలిపారు. ఉదయం 11 గంటలు కావస్తున్నా ఎంపీడీవో, అధికారులు రాకపోవడంతో నిరీక్షించాల్సి వస్తోందని అతడు పేర్కొన్నాడు. ఉపాధి హామీ పథ కంలో షెడ్ నిర్మాణానికి దరఖాస్తు ఇవ్వాలని, దానికి పూర్తి స్థాయిలో ఎస్టిమేట్ వేయాలని అధికారులను కలిసేందుకు వచ్చి నట్లు చెప్పాడు. ఎంపీడీవోను వివరణ కోరగా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు గ్రామాల్లో అధికారులను సమన్వయపరుస్తు న్నానని చెప్పారు. జాటోత్ సురేష్ ఈ రోజే దరఖాస్తు చేసుకున్నా డని, కానీ నవంబర్ 19కే గడువు ముగిసింద తెలిపారు.

కబడ్డీ శిక్షణను వినియోగించుకోవాలి

నెల్లికుదురు, డిసెంబర్ 18: కబడ్డీ శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ ఏ.రాందాస్ అన్నారు. మండలంలోని ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బాల, బాలికల కబడ్డీ శిక్షణ శిబిరాన్ని బుధవారం ఆయన ప్రారం భించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలు మండ లాల నుంచి 16 మంది బాలురు, 16 మంది బాలికలు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. బాలికల శిక్షణ ఈనెల 22 వరకు, బాలుర శిక్షణ ఈనెల 27 వరకు కొనసాగుతుందని తెలిపారు. శిక్షణ అనంతరం ఈనెల 22న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో, బాలురు జనగామలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని వివరించారు. శిక్షణ శిబిరం కన్వీనర్ బీ యాకన్న, జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ సందవీరన్న, ఉపాధ్యక్షుడు గందసిరి శ్రీనివాస్, తోట ఏకాంబ్రం, జాయింట్ సెక్రటరీ గుమ్మల సురేందర్, స్థానిక పీడీ మహ్మద్ హిమామ్, ఉపా ధ్యాయుడు నవీన్ పాల్గొన్నారు.

యాదవుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి

తొర్రూరు, డిసెంబర్ 18: గొల్ల కురుమల (యాదవుల) సమ స్యలపై అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని గొర్రెలు, మేకల పెంప కందారుల సంఘం (జీఎంపీఎస్) బొల్లం అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కంఠాయపాలెంలో సొసైటీ అధ్యక్షుడు కొండ వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావే శంలో ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నా జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ధర్నాను విజయవంతం చేయాలని పిలుపుని చ్చారు. గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం నాయకులు ఆమడగాని యాకయ్య, కొండ భిక్షం, కొండ రాము, లక్ష్మణ్, మద్దుల యాకన్న, డేగ కుమారస్వామి, ఆమడగాని రాజ్ కుమార్, ఉప్పలయ్య, ఆమడగాని ఐలయ్య, సురేష్ పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత

మరిపెడ, డిసెంబర్ 18: మున్సిపాలిటీ పరిధి సీతారాంపురం పాఠశాల నుంచి బుధవారం ఉదయం బయటకు వచ్చి తప్పిపోయిన బాలుడిని పోలీసులు తండ్రికి అప్పగించారు. స్థానిక విశ్రాంతి భవనం ఎదురుగా ఏడుస్తున్న బాలుడిని వెరైటీ చికెన్ షాపు యాజమాని కార్తీక్ చూశాడు. వివరాలు అడిగినా చెప్పకపోవడంతో 100కి కాల్ చేయగా పోలీస్ కానిస్టేబుల్ ముజా ఫర్, గణేశ్ చేరుకుని పేరు భూక్యా కార్తీక్(7), ఇతర వివరాలు తెలుసుకున్నారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా తండ్రి భూక్యా మోహన్ రావడంతో అప్పగించారు. తప్పిపోయిన బాలుడిని గంట వ్యవధిలోనే అప్పగించడంపై పలువురు అభినందిస్తున్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

కేసముద్రం, డిసెంబర్ 18: పదో తరగతి ఫలితాల్లో 100శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని మహబూబాబాద్ డీఈవో రవీం దర్‌రెడ్డి అన్నారు. కేసముద్రం స్టేషన్ హైస్కూల్లో బుధవారం దాత తోడేటి వెంకన్న సహకారంతో పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీ రియల్స్ అందించి మాట్లాడారు. విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో మెరుగైన ఫలితాలు సాధించి బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధిం చాలన్నారు. మైస శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

దంతాలపల్లి, డిసెంబర్ 18: మండలంలోని దాట్ల జడ్పీహెచ్ఎ స్‌లో విద్యార్థులకు తొర్రూర్ టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరి యల్, టై, బెల్టు, ఐడీ కార్డ్స్ పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ అధ్య క్షుడు చింతల సురేష్ – మానస పెళ్లిరోజు సందర్భంగా విద్యార్థు లకు అవసరమైన సుమారు రూ.50వేల విలువైన వస్తువులు, గ్రామ పంచాయతీ సిబ్బందికి దుప్పట్లు, బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు. లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ లక్ష్మీనరసింహ, కాంప్లెక్స్ హెచ్ఎం వేణుమాధవ్‌రెడ్డి, పాఠశాల హెచ్ఎం కృష్ణయ్య పాల్గొన్నారు.